

నకిరేకల్‌లో నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

నల్లగొండ నవంబర్ 15:(ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన చేయూత పింఛన్ కార్యక్రమాన్ని నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం ప్రారంభించారు.

వివరాలు 2లో



సోమవారం 16 నవంబర్ 2026 పేజీలు:11

గోవిజ్ఞాన పరీక్షలో టైమ్ స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి ప్రభంజనం!

- రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ ర్యాంక్ సాధించిన ముఖేష్‌కు రూ.లక్ష నగదు పురస్కారం

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం



హాలియా,నవంబర్15 (ప్రజాజ్యోతి)

రాష్ట్రస్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన గోవిజ్ఞాన పరీక్షలో హాలియా పట్టణంలోని టైమ్ స్కూల్ విద్యార్థి ముఖేష్ అసాధారణ ప్రతిభ కనబరిచి రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ ర్యాంక్ సాధించాడు..తన అసాధారణ ప్రతిభతో రాష్ట్రస్థాయిలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుని హాలియా పట్టణానికి,చదువుతున్న పాఠశాలకు,తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచాడు.ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షలో ముఖేష్ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి ప్రథమ స్థానాన్ని సాధించాడు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన ముఖేష్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా రూ.లక్ష నగదు పురస్కారాన్ని అందజేశారు.విద్యార్థి సాధించిన ఈ అరుదైన విజయంపై టైమ్ స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

మిగతా 2 లో

గౌరవంగా బతికేందుకు ‘ఫించన్ ‘భరోసా ఇస్తుంది

నూతన పెన్షన్ ల పంపిణీలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

- అభివృద్ధి ఎజెండాగా

18 గంటలు పనిచేస్తున్నామని వెల్లడి





మిర్యాలగూడ, నవంబర్ 15,(ప్రజాజ్యోతి):

వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు గౌరవంగా జీవించేందుకు పెన్షన్ భరోసా ఇస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారంమిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలనులబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమ యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిల బెట్టుకుంటోం దన్నారు.

మిగతా 2 లో

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా!

- పేద కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

- నవంబర్ 19న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

- సూర్యాపేట జిల్లాలో 3,29,974 కుటుంబాలకు ప్రయోజనం

చేకూర్చేలా కార్యాచరణ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 15(ప్రజా జ్యోతి):

కుటుంబానికి ఆధారంగా నిలిచే వ్యక్తిని కోల్పోతే ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ‘ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం’ను ప్రవేశపెడుతోంది. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన కుటుంబంలోని సంపాదనపరుడికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు.రాష్ట్రంలోని ప్రతి అర్హ కుటుంబానికి బీమా భరోసా కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పం పేద కుటుంబాల్లో భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచుతోంది.

మిగతా 2 లో

గౌరవంగా బతికేందుకు 'పింఛన్ 'భరోసా ఇస్తుంది

మొదటిపేజీ తరువాయి

సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు.గత ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, గత పాలకులు రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని అధిగమిస్తూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.గత ఎన్నో సంవత్సరాలుగా నూతన పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నూతనంగా చేయూత పింఛన్లు మంజూరు చేసి, వారికి ఆర్థిక భరోసా కల్పించడం ప్రజా ప్రభుత్వ మానవీయ పాలనకు నిదర్శనమన్నారు. పింఛన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు గౌరవంగా జీవించేందుకు అందించే భరోసా అని అన్నారు.

అభివృద్ధి,ప్రజల సంక్షేమమే ఎజెండా గా ముందుకు :

ప్రజా ప్రతినిధులుగా రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత విమర్శలకు స్వస్తి పలికి ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో ఏదైనా అంశంపై విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకొని, పూర్తి అవగాహనతో మాట్లాడాలని హితవు పలికారు.ఒక శాసనసభ్యుడిగా ప్రతిరోజూ దాదాపు 18 గంటల పాటు ప్రజల మధ్య ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరంపనిచేస్తున్నానని తెలిపారు. తనపై ఎవరైనా అవినీతి లేదా అక్రమాలకుసంబంధించిన ఆధారాలతో విమర్శలు చేస్తే వాటిని స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నానని, అయితే ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు. ఎన్నికరాజకీయ అడ్డంకులు ఎదురైనా ప్రజల ఆశీర్వాదం, అభిమానంతో మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, పేద ప్రజల సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో ఎస్. రమణారెడ్డి, కమిషనర్ నర్రా శ్రీజ, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్,స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నూతన పింఛన్ల లబ్ధిదారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా!

మొదటిపేజీ తరువాయి

కుటుంబ పెద్దకు బీమా..కుటుంబానికి భరోసా

కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని ప్రమాదం లేదా ఇతర కారణాలతో మరణిస్తే ఆ కుటుంబం అనేక ఆర్థిక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. పిల్లల చదువులు, కుటుంబ పోషణ, అప్పుల చెల్లింపులు, నిత్యావసరాలు భారంగా మారుతాయి. ముఖ్యంగా రోజువారీ కూలీలు, అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల బీమా మొత్తం ఆర్థిక ఆసరాగా నిలవనుంది. కుటుంబ పెద్దను కోల్పోయిన బాధను ఏ ఆర్థిక సహాయం భర్తీ చేయలేకపోయినా, ఆ కుటుంబం ఆర్థిక సంక్షోభంలోకి జారిపోకుండా నిలబెట్టేందుకు ఈ పథకం తోడ్పడనుంది.

18 నుంచి 59 ఏళ్ల వారికి అవకాశం

ఈ పథకంలో కులమతాలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు బీమా రక్షణ కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కుటుంబ పోషణకు ఆదాయం సమకూర్చే వ్యక్తిని బీమా కోసం ఎంపిక చేసుకోవచ్చు. ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నట్లయితే వారిలో ఎవరికి బీమా వర్తింపజేయాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించనున్నారు. బీమా పొందే వ్యక్తి తన కుటుంబ సభ్యులను నామినీలుగా ఎంపిక చేసుకోవడంతో పాటు, రూ. 5 లక్షల మొత్తాన్ని వారికి ఏ నిష్పత్తిలో పంపిణీ చేయాలనే వివరాలను కూడా నమోదు చేసుకోవచ్చు.

ఆధార్ ఆధారంగా అర్హుల గుర్తింపు

అర్హుల వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోనున్నారు. కుటుంబంలో ఉపాధి పొందుతున్న వారి వివరాలు, బీమా కోసం ఎంపిక చేసిన వ్యక్తి, నామినీల పేర్లు, సంబంధాలు, బీమా మొత్తం పంపిణీ నిష్పత్తిని నమోదు చేయనున్నారు. నమోదు సమయంలో ఆధార్ వివరాలకు, దరఖాస్తులో పొందుపరిచిన సమాచారానికి మధ్య వ్యత్యాసాలు లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

నవంబర్ 14 నుంచి 18 వరకు విస్తృత ప్రచారం

పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నవంబర్ 14 నుంచి 18 వరకు గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డప్పు చాటింపు, దండోరా ద్వారా ప్రతి ఇంటికి సమాచారం చేరవేయనున్నారు. పథకం లక్ష్యం, అర్హతలు, వయోపరిమితి, బీమా మొత్తం, నామినీ ఎంపిక, నమోదు విధానంపై ప్రజలకు వివరించనున్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలు,పట్టణాల్లోని పేద కుటుంబాలకు పథకం సమాచారం చేరేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయనున్నారు.

నవంబర్ 19 నుంచి ప్రత్యేక నమోదు కేంద్రాలు

పథకం ప్రారంభమైన నవంబర్ 19 నుంచి గ్రామాలు,పట్టణాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి అర్హుల వివరాలను సేకరించనున్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు,ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో నమోదు ప్రక్రియ చేపట్టనున్నారు. డిజిటల్ విధానంలో వివరాలను నమోదు చేయడంతో పాటు, ప్రక్రియ పూర్తయ్యాక బీమా పొందే వ్యక్తి, నామినీలు, వారి వాటాల వివరాలను కుటుంబ సభ్యులకు చదివి వినిపించి ధ్రువీకరించుకోవాలి.కుటుంబ సభ్యుల అంగీకారంతోనే నమోదు పూర్తిచేయడం ద్వారా భవిష్యత్తులో పొరపాట్లు, వివాదాలకు తావులేకుండా చూడనున్నారు.

సూర్యాపేటలో 3.29 లక్షల కుటుంబాలకు ప్రయోజనం

జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక దృష్టి సారించారు.జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మొత్తం 3,29,974 కుటుంబాలకు పథకంపై అవగాహన కల్పించేలా కార్యాచరణ రూపొందించారు.23 మండలాల పరిధిలోని 486 గ్రామ పంచాయతీల ద్వారా 2,41,188 కుటుంబాలకు,ఐదు మున్సిపాలిటీల పరిధిలోని 141 వార్డుల ద్వారా 88,746 కుటుంబాలకు పథకం వివరాలు చేరవేయనున్నారు.మొత్తం 627 గ్రామ పంచాయతీలు,మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రచారం,నమోదు కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబర్ 14 నుంచి 18 వరకు విస్తృత ప్రచారం చేపట్టి, నవంబర్ 19 నుంచి ప్రత్యేక కేంద్రాల ద్వారా నమోదు ప్రక్రియ ప్రారంభించనున్నారు. అర్హుల గుర్తింపు, వివరాల నమోదు, పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ సంబంధిత శాఖల అధికారులు పనిచేయనున్నారు.

పారదర్శక అమలుకు కలెక్టర్ ఆదేశాలు

ప్రతి అర్హ కుటుంబానికి పథకం ప్రయోజనం చేరడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు సూచించారు. ఆధార్‌లోని పుట్టిన తేదీ ఆధారంగా అర్హుల వయస్సును నిర్ధారించాలని, బీమా కోసం ఎంపిక చేసిన వ్యక్తి వివరాలు, నామినీల పేర్లు, వారికి కేటాయించే బీమా వాటాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఆదేశించారు.

నకిరేకల్‌లో నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.నూతనంగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వేముల వీరేశానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూతన పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గోవిజ్ఞాన పరీక్షలో టైమ్ స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి ప్రభంజనం!

మొదటిపేజీ తరువాయి

పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు ముఖేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి,వారిని ప్రోత్సహించడంలో టైమ్ స్కూల్ ఎల్లప్పుడూ ముందుంటుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్‌తో పాటు లక్ష రూపాయల నగదు పురస్కారం అందుకోవడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని తెలిపింది. ముఖేష్ సాధించిన ఈ ఘనత పట్ల హాలియా పట్టణవాసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

సోషల్ మీడియా ప్రభావంపై అవగాహన.. అనుబంధాల ప్రాధాన్యతపై చర్చ

- కోదాడలో ఘనంగా 'ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ అండ్ రిలేషన్స్' కార్యక్రమం

కోదాడ టౌన్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):

ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌తో పాటు నిజ జీవితంలో మానవ సంబంధాలు, కుటుంబ అనుబంధాల ప్రాధాన్యతను చాటిచెప్పే ఉద్దేశంతో కోదాడ పట్టణంలో 'ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ అండ్ రిలేషన్స్' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది.మాతంగి శైలజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, నాయకులు భద్రం భద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి ఆధునిక సాంకేతిక ప్రపంచంలో సోషల్ మీడియా ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారిందని, ముఖ్యంగా యువతలో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ పట్ల ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. సోషల్ మీడియాను కేవలం వినోదానికే పరిమితం చేయకుండా, ప్రతిభను వెలికితీసేందుకు, సృజనాత్మకతను ప్రదర్శించేందుకు, సమాజానికి మంచి సందేశాలను అందించేందుకు



వినియోగించుకోవాలని సూచించారు.అదే సమయంలో వర్చువల్ ప్రపంచంలో ఎంత సమయం గడిపినా, నిజ జీవితంలోని కుటుంబ బంధాలు, స్నేహ సంబంధాలు, ఆత్మీయతకు ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెరుగుతున్నప్పటికీ, మనుషుల మధ్య ప్రత్యక్ష అనుబంధాలు మరింత బలంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో



20వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ జిల్లేపల్లి నాగేశ్వరరావు, అద్దంకి పద్మ, హైమా, బోట్ల శ్రావణి, షేక్ ఫర్జానా, శాంతా, సైదా, హారిక, పొదిల శ్రీనివాస్,ఎస్.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొని సందడి చేశారు.సోషల్ మీడియా వినియోగంతో పాటు నిజ జీవిత అనుబంధాల విలువను గుర్తుచేసిన ఈ కార్యక్రమం కోదాడ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

దేవరకొండ, నవంబర్ 15, (ప్రజా జ్యోతి) :

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం, భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షుడు ఎన్‌వీటీ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశ తొలి ప్రధానమంత్రిగా, ప్రముఖ న్యాయవాదిగా జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి విశేష సేవలందించారని తెలిపారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, అందుకే చిన్నారులు ఆయనను ప్రేమగా 'చాచా నెహ్రూ' అని పిలుచుకునేవారని పేర్కొన్నారు. బాలల సంక్షేమం, విద్య, వారి హక్కుల పరిరక్షణకు నెహ్రూ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, బత్తుల అమర్, రాపోలు నిరంజన్, తాళ్ల సురేష్,శ్రీనయ్య, కరాటే మాస్టర్ గోపి, మహేందర్, ఆదిత్య, శివానంద్, శ్రీరామ్, సహర్షా రెడ్డి, రాజేందర్ తదితర క్రీడాకారులు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో బొజ్జ వేణుగోపాల్ పదవీ విరమణ అభినందన సభ

నల్లగొండ నవంబర్ 15: (ప్రజా జ్యోతి ప్రతినిధి)



నకిరేకల్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బొజ్జ వేణుగోపాల్ పదవీ విరమణ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై వేణుగోపాల్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో బొజ్జ వేణుగోపాల్ అందించిన సేవలు, ఉపాధ్యాయ ఉద్యమంలో పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. విద్యారంగానికి, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన సంతోషంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేణుగోపాల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) :



అంగడిపేట ఎక్స్ రోడ్డు సమీపంలోని మణికంఠ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గుడిపల్లి మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓర్సు సత్యనారాయణ -- రమణ దంపతుల మనుమరాళ్లు స్వామి, మౌనికల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులు స్వామి, మౌనికలను ఆశీర్వదించారు. వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి, సీనియర్ నాయకులు తోటకూర పరమేష్, సర్పంచులు కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి, దూదిపాల అశ్విని, రాజేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, ఉపసర్పంచ్ అర్వపల్లి శ్రీనయ్య, నాయకులు గణపురం సైదులు, గోలి గిరి, పోలె వెంకట్, బోడ నాగరాజు, కత్తుల రమేష్, మర్రి కృష్ణయ్య, లోకేష్ నాయక్, కోమిరె శ్రీరాములు, ఎర్ర సైదులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ శివాలయంలో 45 రోజుల పాటు శివ స్వాములకు అన్నప్రసాద వితరణ

నల్లగొండ నవంబర్ 15:(ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని శివాలయంలో శివ స్వాముల కోరిక మేరకు 45 రోజుల పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శ్రీకారం చుట్టారు. తన సొంత ఖర్చులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చారు.





ఈ సందర్భంగా ఆదివారం శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. అనంతరం శివ స్వాములతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నేటి నుంచి వరుసగా 45 రోజుల పాటు ప్రతిరోజూ మధ్యాహ్నం శివ స్వాములకు భిక్ష (అన్నప్రసాదం) అందించనున్నట్లు తెలిపారు.శివ స్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భక్తులకు సేవ చేయడం తనకు సంతోషంగా ఉందని, అన్నప్రసాద కార్యక్రమం 45 రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పట్టించుకోకుండా ఆర్భాట కార్యక్రమాలా?

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శలు

నకిరేకల్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

నకిరేకల్: రాష్ట్రంలో రైతులకు సాగునీరు అందక, సక్రమంగా విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని ఆర్భాట కార్యక్రమాల కోసం ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు.ఆదివారం నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఫార్ములా ఈ-రేసింగ్ వంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలను నిర్వహించి హైదరాబాద్ నగరానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేశారని పేర్కొన్నారు.అయితే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ పేరుతో ప్రజాధనాన్ని భారీగా ఖర్చు చేస్తోందని విమర్శించారు. ఒకవైపు రాష్ట్రంలోని రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో సతమతమవుతుంటే, వారి సమస్యలను పరిష్కరించకుండా ఆర్భాట కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం అనుకరించేందుకు ప్రయత్నిస్తోందని, 'పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉంది' అని చిరుమర్తి లింగయ్య ఎద్దేవా చేశారు. రైతుల సంక్షేమం, సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.



నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసిన గాజుల సుకన్య శ్రీనివాస్

నల్లగొండ నవంబర్ 15: (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్: తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా మరోసారి నూతనంగా నియమితులైన గాజుల సుకన్య శ్రీనివాస్ నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశంను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించి, రాజకీయంగా ఎదగడానికి ప్రోత్సాహం అందించిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహిళా కాంగ్రెస్ బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాజుల సుకన్య శ్రీనివాస్ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.



పేదింటి ఆడబిడ్డ వివాహానికి చేయూత

ఆలేరు నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ జాంగిర్ కూతురు వివాహ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత తన వంతు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షులు బుగ్గ కొమరయ్య, ఉప సర్పంచ్ నికిత మహేందర్, వార్డు సభ్యులు మధు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రమేష్ సీనియర్ నాయకులు ఇస్తారి మల్లేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేత

నార్కట్ పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి):

ఇటీవల అకాల మరణంతో మృతి చెందిన జాల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు నార్కట్ పల్లి జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలలో తనతోపాటు పదవ తరగతి చదువుకున్న తన స్నేహితులు జాల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించి, 23 వేల రూపాయల నగదు . తోటి అడ్వకేట్ స్నేహితుడు 2000 రూపాయలు అందజేశారు. ఈ కార్య క్రమంలో దేవరశెట్టి నారాయణ, ప్రసాద్, జాల కృష్ణ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లు జాడేది

- నెల రోజులు గడుస్తు ఉండడంతో రైతుల ఇబ్బందులు

- దళారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు - సిండికేట్ గా మారి అందని కాడికి దోచుకుంటున్న వ్యాపారులు - ప్రభుత్వ వైఖరిపై రైతుల ఆగ్రహం









ఆలేరు నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

రైతులు ఆరుకాలం పండించిన పంట చేతికి వచ్చి దాదాపు 45 రోజుల నుండి 2 నెలలు ఐతు న్నప్పటికీ పలు గ్రామాల్లో దాన్యం కొనుగోలు ఇంకా పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం అటు ఐకెపి ఇటు సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుతుందని దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో తాము పండించిన పంటను దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు కుమ్మక్కై సిండికేట్ గా మారి తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని కొలనుపాక గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి 15 రోజులు ఐతున్నప్పటికీ ఇంతవరకు కాంటాలు కాకపోవడం బాధాకరం.

ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదు

ఆలేరు మండలంలో ఐకెపి ,పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ ఇంతవరకు ఒక ధాన్యం గింజ కూడా లారీల ద్వారా బయటికి వెళ్లలేదు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు అవుతున్న ప్రభుత్వం మాత్రం కొనుగోలు చేయాలని చెప్పడం లేదు. ఏలినీవో ప్రభావంతో వరి పంట సాగు పూర్తిగా తగ్గింది. అయినప్పటికీ అక్కడక్కడ నీళ్లు పంటకు సరిపడ ఉండడంతో పంట చేతికి వచ్చింది కానీ చేతికి వచ్చిన పంట కొనుగోలు చేయడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు రైతులు. ఏ ఒక్క కొనుగోలు కేంద్రంలో ఇంతవరకు కాంటాలు పెట్టకపోవడం బాధాకరం. కొన్ని గ్రామాలలో అయితే కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభించకపోవడం చాలా బాధాకరం. ప్రజా ప్రతినిధులు మాత్రం వడ్లు కొనుగోలు చేస్తున్నామని చెప్పి రిబ్బన్ కటింగ్ లకే పరిమితమైతున్నారు. ఇప్పటికైనా రైతుల గోస అర్థం చేసుకొని ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ప్రారంభం అయిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేసి పంపవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రైతులు ఆవేదనతో అంటున్నారు.

20 రోజులు అయినా ధాన్యం కొనడం లేదు రేగు చంద్రయ్య కొలనుపాక రైతు

గతంలో కంటే వ్యవసాయం తక్కువ సాగు చేశాను అయినప్పటికీ రెండు ఎకరాల 30 గుంటలు వరి పంట వేశాను నీళు లేకపోయినప్పటికీ కింద మీద పడుతూ పంట చేతికి వచ్చేదాకా కష్టపడ్డాను. కొనుగోలు కేంద్రం వద్దకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులు అవుతున్నప్పటికీ మధ్యలో పది రోజుల కింద వచ్చి మ్యాచర్ చూసి 15 శాతం వచ్చింది. కొనుగోలు చేస్తామని చెప్పి అధికారులు ఇప్పుడు మళ్లీ చూసేసరికి 21 శాతం వచ్చిందని వడ్లు పక్కకు పెట్టారూ. అధికారులు తమ వద్దకు వచ్చి చూసిన పాపాన లేదు.

కిరాయి పరుదలతో ధాన్యం ఆరబోస్తున్న గంగారబోయిన కొలనుపాక రైతు

మూడు ఎకరాలు వరి పంట వేశాను కష్టపడి పంట పండించి కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చి ధాన్యం ఆరబోధం అనుకుంటే ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పరదలు ఇవ్వకపోవడం తో కిరాయి పరుదలు తీసుకువచ్చి ధాన్యం ఆరబోస్తున్న రోజుకు ఒక పరదా 30 రూపాయలు అట్లా ఐదు పరదలు 150 అవుతుంది. ఇట్లా ఇంకా ఎన్ని రోజులు ఆరబోయాలో అర్థం కావడం లేదు. అధికారులు మాత్రం మ్యాచరూ వస్తలేదని చెప్తున్నారు. ఇప్పటికైనా పరదలు ఇవ్వాలని కోరుతున్నాం.

30 రోజులు అయిన ధాన్యం కొనడం లేదు సిహెచ్ మల్లేష్ కొలనుపాక రైతు

ఆరు కాలం కష్టపడి పండించిన వరి పంట కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చి 30 రోజులు ఐతోన్నప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదు. కొనుగోలు చేసిన నాటి నుండి వడ్లను కొనుగోలు చేస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలు విని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చా కానీ ఇప్పటివరకు కొనుగోలు చేయలేదు. ఇప్పటికైనా మ్యాచర్ చూసి ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న.

ఇంటికి నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తులు

- కొండమల్లేపల్లిలో ఘటన..

ఫ్రిజ్, వాటర్ ఫిల్టర్ సహా సామగ్రి దగ్ధం



కొండమల్లేపల్లి, నవంబర్ 15,(ప్రజాజ్యోతి):

గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి చొరబడి నిప్పంటించిన ఘటన కొండమల్లేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెంబర్ల పార్వతి, భర్త శ్రీను ఈ నెల 14న శనివారం సాయంత్రం 7 గంటలకు తన కుమార్తెతో కలిసి ఇంటికి తాళం వేసి తల్లి ఇంటికి వెళ్లారు. రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించి బట్టలు, పరుపును వంటగదిలో వేసి నిప్పంటించారు. దీంతో ఇంట్లోని వాటర్ ఫిల్టర్, ఫ్రిజ్, గ్యాస్ సిలిండర్లు సహా ఇతర సామగ్రి కాలిపోయాయి. ఆదివారం ఉదయం 6 గంటలకు ఇరుగుపొరుగు వారు సమాచారం ఇవ్వడంతో బాధితురాలు ఇంటికి చేరుకుని పరిశీలించగా అప్పటికే సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అజ్మీర రమేష్ తెలిపారు.

నవంబర్ 17న హైదరాబాదులో జరిగే అమరుల వర్ధంతి సభను జయప్రదం చేయలీ

- ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి కొత్తపేట చంద్రయ్య

ఆలేరు నవంబర్ 15 (ప్రజా జ్యోతి)

భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరుల వర్ధంతి సభ నవంబర్ 17న రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ(ఎం ఎల్) ఎన్ డి ఆర్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించుకుంటున్నాం దీనికి సిపిఐ(ఎం ఎల్)ఎన్డీఆర్ రాష్ట్ర కార్యదర్శి పంగ రవి,పి డి ఎస్ యు మాజీ నాయకులు పి నాగయ్య, ప్రజా కవి రచయిత యాష్పాల్,ప్రజాస్వామిక వాది బట్టు రామచంద్రయ్య, న్యాయవాది జే వెన్నెల తదితరులు ఈ సభకు హాజరవుతున్నారు. కావున తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి పార్టీ శ్రేణులు, అభిమానులు హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జన్నె మల్లేష్, జిల్లా కార్యదర్శి వస్పరి బాలమల్లేష్, గట్టికొప్పుల స్వామిలు కోరతున్నారు.



నేడు కలెక్టరేట్‌లో బాలల ప్రజావాణి

బాలల సమస్యలపై ప్రత్యేకంగా ఫిర్యాదుల స్వీకరణ

- పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ నవంబర్ 15(ప్రజా జ్యోతి):

బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 16న (నేడు) జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక బాలల ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని సాధారణ ప్రజావాణి ప్రాంగణంలో పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.బాలల హక్కులపై సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు.ఆరోగ్య సేవలు,వైద్య సదుపాయాలు,పాఠశాలల్లో మౌలిక వసతులు,విద్యా సమస్యలు,గ్రామాలు,కాలనీల్లో పిల్లలకు అవసరమైన సదుపాయాలు,పాఠశాలలకు రవాణా సౌకర్యం వంటి అంశాలపై ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు.అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో సదుపాయాలు,పౌష్టికాహారం,మధ్యాహ్న భోజనం,బాలల భద్రత,సంరక్షణ,రక్షణకు సంబంధించిన సమస్యలతో పాటు ఇతర ఇబ్బందులపై పిల్లలు నేరుగా అధికారులకు వినతిపత్రాలు అందజేయవచ్చని పేర్కొన్నారు.బాలల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ



సంబంధిత శాఖల సమన్వయంతో సకాలంలో పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పిల్లలకు తమ హక్కులు,ప్రభుత్వం అందిస్తున్న సేవలు,సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం కీలకమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ప్రజలు,సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొని బాలల ప్రజావాణిని విజయవంతం చేయాలని కోరారు.

మద్దిరాలలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

- అనుమతి పత్రాలు లేని వాహనాలు సీజ్

- నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలి

- డీఎస్పీ ప్రసన్న కుమార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 15(ప్రజా జ్యోతి):

శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు.ఆదివారం తెల్లవారుజామున మద్దిరాల గ్రామంలో సుమారు 80 మంది పోలీసు సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.గ్రామంలోకి వచ్చే,వెళ్లే అన్ని మార్గాలను పోలీసుల ఆధీనంలోకి తీసుకొని ప్రతి ఇంటిని తనిఖీ చేశారు.అనుమానిత వ్యక్తుల వివరాలను పరిశీలించడంతో పాటు ఫింగర్ ప్రింట్ పరికరాల ద్వారా వేలిముద్రలను సేకరించి తనిఖీలు చేపట్టారు.సరైన అనుమతి పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు,కార్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ తనిఖీల్లో డీఎస్పీ ప్రసన్న కుమార్‌తో పాటు సీఐలు ఉపేందర్ రావు,నాగేశ్వరరావు, ఎస్ఐలు నాగరాజు,క్రాంతికుమార్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని,నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వల్ల నేరాలు,ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తించడం కష్టమవుతుందని తెలిపారు.ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు.నేరాల నియంత్రణకు



గ్రామాల్లో అధిక సంఖ్యలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్రామాలకు కొత్తగా వచ్చే అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించే విషయంలో అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా 112కు సమాచారం అందించాలని కోరారు.యువత చెడు వ్యసనాలకు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,గ్రామాల్లో డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు ప్రవేశించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ప్రయాణ సమయంలో తగిన జాగ్రత్తలు



పాటించాలని,ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు.సైబర్ నేరగాళ్లు అత్యాశను ఆసరాగా చేసుకొని ప్రజలను మోసం చేస్తున్నారని,అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత,బ్యాంకు వివరాలు,ఓటీపీలు వెల్లడించవద్దని హెచ్చరించారు.నేరాల నివారణలో ప్రజలు పోలీసులకు సహకరించి సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డీఎస్పీ ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు.

ఘనంగా చింతాబాబు మాదిగ జన్మదిన వేడుకలు

- అనాథ ఆశ్రమంలో అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ

- 33 ఏళ్లుగా దళిత ఉద్యమానికి జీవితం అంకితం

- చింతాబాబు మాదిగ జన్మదినం వేళ ఘనంగా సేవా కార్యక్రమాలు







కోదాడ టౌన్ ,నవంబర్ 15 (ప్రజా జ్యోతి):

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు, దళితరత్న అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం కోదాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోదాడ పట్టణంలోని అశోక్ నగర్ పరిధిలో ఉన్న శనగల రాధాకృష్ణ అనాథ ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, గర్భిణీ స్త్రీలకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావజాలాన్ని అణువణువునా నింపుకొని, ఉద్యమమే ఊపిరిగా గత 33 సంవత్సరాలుగా చింతాబాబు మాదిగ తన జీవితాన్ని దళిత జాతి ఎదుగుదలకు అంకితం చేశారని కొనియాడారు. ఎంతోమంది ప్రముఖుల ప్రశంసలు పొందిన ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతా వినయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కలకొండ ఆదినారాయణ, కందుకూరి నాగేశ్వరరావు,నరకట్ల ప్రసాద్, బాణాల అబ్రహం, పాలడుగు సంజయ్, అమరబోయిన మధు, సోమపంగు మీరా, నెమ్మది వినోద్, మీసాల లక్ష్మణ్, పిడమర్తి బాబురావు, ఏర్పుల చిన్ని, చింతా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న పై జరిగిన హత్య ప్రయత్నానికి భయపడేది లేదు

- తెలంగాణ రాజ్యాధికార పార్టీ టౌన్

- మండల అధ్యక్షులు రవి, వెంకటేష్





ఆలేరు నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

తీన్మార్ మల్లన్న పాదయాత్ర పై ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎన్ని హత్య ప్రయత్నలు చేసిన భయపడేది లేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు చింతపండు వెంకటేష్, టౌన్ అధ్యక్షులు చెక్క రవి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న పై శుక్రవారం జరిగిన హత్యయత్నాన్ని యావత్ తెలంగాణ రాష్ట్ర బిసి సమాజం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. బీసీలకు రాజ్యాధికారం రావాలని తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న చేస్తున్న పాదయాత్రను చూసి ఓర్వలేక కావాలని తీన్మార్ మల్లన్న పై పథకం ప్రకారం హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. తీన్మార్ మల్లన్న కానువాయిలో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రమాదవశక్తుల ప్రమాదంలో అమాయకురాలైన చందన ముదిరాజ్ చనిపోవడం పట్ల తెలంగాణ రాజ్యాధికార పార్టీ చందన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు పార్టీ పరంగా చంద్ర కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

నర్సరీ నుండి 12వ తరగతి వరకు నిరంతర విద్య - పేద విద్యార్థులకు మేలు

శాలిగౌరారం/నల్గొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 15 : (ప్రజా జ్యోతి)

నర్సరీ నుండి 12వ తరగతి వరకు విద్యా విధానాన్ని స్వాగతిస్తున్నామని శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇందనూరు శ్రీను ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రపంచం అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న విద్యా సంస్కరణలు రాష్ట్ర విద్యా రంగ రూపురేఖలను మార్చబోతున్నాయని ఆయన కొనియాడారు.12వ తరగతి వరకు నిరంతర విద్యతో పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



26 వార్డులో కొత్త పింఛన్ల పంపిణీ

కోదాడ టౌన్, నవంబర్ 15(ప్రజా జ్యోతి):



ఎమ్మెల్యే పద్మావతి పద్మావతిరెడ్డి ఆదేశాల మేరకు 26 వార్డులో 20 మంది కొత్త పింఛన్‌దారులకు వార్డుకౌన్సిలర్ నేహా నాజ్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ ఆదివారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ . మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కాజా, .26 వార్డు ఇన్చార్జ్ బాగ్దాద్ మాజీ కౌన్సిలర్ షమ్మీ మాజీ కౌన్సిలర్ కాజా . జిల్లా మహిళా నాయకురాలు పబ్బగీత . అత్యహార్ ముఫ్ టి మహమ్మద్ మైనార్టీ నాయకులు కోదాడ పట్టణ ముస్లిం మైనారిటీ ఉపాధ్యాయక్షలు నజీర్ వార్డు నాయకులు ముస్తఫా .గోరా .నసీర్ ఆర్టీసీ జానీ తమసప్ జబ్బార్ పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం అండ

ఆలేరు నవంబర్ 15 (ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ముత్తయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత తెలిపారు అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గజరాజుల బుచ్చి రాములు, మాజీ సర్పంచ్ ఒంగలు శ్రీశైలం, మాజీ అధ్యక్షులు లగ్గాని మురళి, నర్సింగరావు ఉపేందర్ నర్సింలు నర్సింలు కృష్ణ నరేష్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అఖిల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కుమారుడు జోహాన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి లు

భువనగిరి,నవంబర్ 15 (ప్రజాజ్యోతి)



భువనగిరి,పట్టణం గత అనేక,సంవత్స రాలుగా ఫాస్ట్ ఫుడ్ నిర్వహిస్తున్న చిన్న నాటి సుపరిచితుడు..తన కుమారుడి జన్మదిన వేడుకల్లో పాల్గొని, శాలువాతో సత్కరించి స్వీట్ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంజే ఎఫ్ మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల్,8వ తరగతి చదువుతున్న తన కొడుకు కు జొహాన్ కు చిన్న నాటి నుండి సామాజిక సేవ కార్యక్రమాలలో భాగ స్వామ్యం చేయించడం,తన తోటి క్లాస్ మేట్ లకు మరియు ఇతర ప్రజలకు తోచినంత సహాయం చేయాలని నేర్పించ డం,గొప్ప విషయమని అన్నారు.మదర్ తెరిసా పాఠశాల కరెస్పాండెంట్ సురేష్ కూడ తమ పాఠశాల లొ చదివే విద్యార్థులకు ఇతరులకు సహాయం చేయాలని విద్యార్థులను మోటివేట్ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే అఖిల్ కుమారుడు, నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషా లతో చల్లగా ఉండాలని. బాగ చదువుకొని ఉన్నత ఉద్యోగంలొ స్థిరపడాలని మనసారా దీవించారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద అన్నదానం నిర్వహించారు..

శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు

రామన్నపేట నవంబర్ 15 (ప్రజా జ్యోతి)





యాదాద్రి భువనగిరి జిల్లారామన్న పేట పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు ఘనంగా నిర్వహించ నున్నట్లు ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ తెలిపారు.పట్టణ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు బాగుండాలని కోరుతూ ఈ సామూహిక వ్రత పూజ లను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆలయ పూజారిఎం శ్రీనివాస్ చార్యులు వ్రత పూజల అనంతరం దంపతులకు భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వాదాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉపేందర్ జానకి, కొంపెల్లి సురేష్ సుమలత, బాసరాజు అశోక్ కుమార్ ఇందు , తాటికొండ కిరణ్ కుమార్ స్వాతి,లవణం నరేందర్ పావని, లవణం బాలు భావన, సోమ నరసింహ చారి,గంజి నరేష్, కామిశెట్టి రాధా కిషన్, మంజుల, ఆదిలక్ష్మి, గంగుల రమ్య,సింధు,ఉష, దివ్య, జ్యోతి, హర్షిని, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాటలు , నృత్యాల తో అలరించిన ' స్వరస్నేహం ' పోగ్రాం

మిర్యాలగూడ, నవంబర్ 15,(ప్రజాజ్యోతి):





మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో ఆదివారం స్వర స్నేహం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి వేడుక అందరినీ అలరించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన కళాకారులతోపాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలకు చెందిన కళాకారులు హాజరై తమదైన శైలిలో ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్వర స్నేహం వ్యవస్థాపక అధ్యక్షుడు గోపాల్ ఆచార్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల కళాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకుగాను కార్య క్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతి ఒక్కరూ తమలోని ప్రతిభ పాటవాలను సందర్భంగా వచ్చిన సమయంలో ప్రదర్శించాలన్నారు. అనంతరం చిన్నారులు భరతనాట్య ప్రదర్శన అందర్నీ మెప్పించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కర్పూరం జ్యోతి, పెరంబుదూర్ స్వర్ణమంజరి, జ్యోతి, శ్రావ్య, సౌమ్య,బిక్షపతి, గాయత్రి, నిర్మల, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన కళాకారులతో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ బహుమతులు , భోజన వసతి కల్పించారు.

రాజకీయ ఒత్తిడితోనే మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు

- జిల్లా సాధన సమితి నాయకులు

మిర్యాలగూడ, నవంబర్ 15,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు విషయంపై అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చి జిల్లా ఏర్పాటు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా సాధన సమితి నాయకులు తమ్ముడబోయిన అర్జున్, తెలంగాణ గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్, బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ దినేష్,బిజెపి పట్టణ నాయకుడు చిలుకూరి శ్యామ్, ఎంసిపిఐ నాయకులు పోతుగంటి కాశీలు అన్నారు. ఆదివారం మిర్యాలగూడలోని ఎన్ఎస్పి అతిథి గృహంలో జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సాధన అఖిలపక్ష, ప్రజా సంఘాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు మిర్యాలగూడ ప్రజలందరి ఆకాంక్ష అని అన్నారు. నూతన జిల్లాల ఏర్పాటు సమయంలోనే మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు విషయంలో వివక్ష చూపారని ఇప్పటికైనా నూతన జిల్లాల ఏర్పాటు కోసం జరుగుతున్న ప్రయత్నాల్లో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు చేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పాటు ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలతో కమిటీ ఏర్పాటు చేసుకొని ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్నీ రాజకీయ పార్టీల నాయకులకు వినతి పత్రాల సమర్పణ, జిల్లా ఏర్పాటు కమిటీ ఏర్పాటు, ప్రజలను చైతన్య పరచడం, విద్యార్థి యువజన అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయడం ప్రధానమని అన్నారు. జిల్లా ఏర్పాటుఉద్యమం లో మిర్యాలగూడతో పాటు నాగార్జునసాగర్, హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలను కలిపి ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్ తరాల కోసం జిల్లా ఏర్పాటు ఆవశ్యకమని ప్రజల వ్యయప్రయా సాలు,సమస్యల పరిష్కారానికి,ఉపాధికి అవకాశాలకు జిల్లా ఏర్పాటు ఏకైక మార్గమని సూచించారు. జిల్లా ఏర్పాటు ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు



సంపూర్ణ మద్దతు పలకాలని ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు ధనుంజయ నాయుడు,గుండెబోయిన నాగేశ్వరరావు, నాగరాజు , దాసరాజు జయరాజు,కృష్ణ కాంత్ నాయక్, ఎండి షోయాబ్ ,రవికుమార్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ నాయకుని పుట్టినరోజు వేడుకలు

రామన్నపేట నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

రామన్నపేట : మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లం మల్లయ్య పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక రహదారి బంగ్లాలు కేక్ కట్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, నాయకులు బొడ్డు సురేందర్రావు గోదాస్ శ్రీమన్నారాయణ ఆముద లక్ష్మణ్ కక్కిరేణి రవీందర్, నోముల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మాజీ ఎంపీటీసీ అశోక్

రామన్నపేట నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

రామన్నపేట పట్టణ కేంద్రంలోని నిరుపేద మిర్యాల యాదయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడంతో మృతదేహాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మృతుని కుటుంబానికి రామన్నపేట మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, నాయకులు ఎండి నాసర్, ఎండి అక్రమ్, బండ లింగస్వామి, కక్కిరేణి రవీందర్, ఆముద లక్ష్మణ్, ఈతపుల రాజు తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లిలో 18న అయ్యప్ప మహాపడి పూజ

గరిడేపల్లి,నవంబర్ 15 (ప్రజా జ్యోతి):

గరిడేపల్లి మండల కేంద్రంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఈనెల 18న మహాపడి పూజ,పంచా మృతాభిషేక మహోత్సవాలను భక్తిశ్రద్ధల తో నిర్వహించనున్నారు.ఆలయ కమిటీ సభ్యులు,గురుస్వాముల పర్యవేక్షణలో వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నా రు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు హాజ రుకానున్నారు.ఉత్సవాల్లో భాగంగా ఉద యం 5 గంటలకు గణపతి హోమం,7 గంటలకు విఘ్నేశ్వర పూజ, సుదర్శన హోమం,8 గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు.10 గంటలకు భజనలు,గ్రామ సంకీర్తన స్వామివారి ఊరేగింపు చేపడతారు. మధ్యాహ్నం 12 గంటల కు ప్రత్యేక పూజలు,నైవేద్య సమర్పణ అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉంటుం ది.సాయంత్రం 7 గంటలకు అత్యంత వైభవంగా మహాపడి పూజ నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



కార్తీక దీపోత్సవంలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

- సత్యనారాయణ స్వామి దేవాలయం లో ఆకాశజ్యోతి వెలిగింపు

హాలియా,నవంబర్15(ప్రజా జ్యోతి)

కార్తీక మాస పవిత్రతను చాటిచెప్పే ఆధ్యాత్మిక వేడుకల్లో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. నందికొండ పట్టణంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఆలయ ధ్వజస్తంభం వద్ద ఆకాశజ్యోతిని వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలోని అష్టోత్తర శత శివలింగ క్షేత్రాన్ని సందర్శించి అక్కడ కొలువుదీరిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి,శ్రీ సూర్యదేవుడు,శ్రీ అయ్యప్ప స్వామివార్లను దర్శించుకున్నారు.స్వామివార్లకు భక్తిపూర్వకంగా నమస్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.హిందూ సంప్రదాయంలో కార్తీక మాసానికి ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. ఈ మాసంలో దీపారాధన, శివారాధన,ఆలయ దర్శనాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు విశేష ప్రాధాన్యత ఇస్తారు.ఈ నేపథ్యంలో నందికొండ దేవస్థానంలో నిర్వహించిన ఆకాశజ్యోతి వెలిగింపు కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాన్ని వెలిగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక

చిట్యాల నవంబర్ 14 ప్రజా జ్యోతి

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. తమతో కలిసి చదువుకున్న మిత్రురాలు సామిడి ప్రేమలత అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబానికి అండగా నిలిచారు. ఇద్దరు కుమార్తెలకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా తోటి స్నేహితులందరూ కలిసి రూ.66 వేల ఆర్థిక సహాయాన్ని సేకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ప్రేమలత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచి తమతో కలిసి చదువుకున్న ప్రేమలత మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి తామంతా ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఇద్దరు కుమార్తెలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో మిత్రురాలి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు.



పెన్‌పహాడ్‌ను 'మధ్యస్థ' జాబితాలో చేర్చడం దారుణం

- తక్షణమే 'తీవ్ర కరువు మండలం'గా ప్రకటించాలి

- కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నరేందర్ డిమాండ్

పెన్‌పహాడ్, నవంబర్ 15(ప్రజా జ్యోతి):

వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి, అప్పుల ఊబిలో కూరుకుపోయిన పెన్‌పహాడ్ మండల రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పోనుగోటి నరేందర్ మండిపడ్డారు. మండలంలోని తీవ్ర కరువు పరిస్థితులను విస్మరించి, కేవలం 'మధ్యస్థ కరువు మండలం'గా ప్రకటించడం అత్యంత దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోనుగోటి నరేందర్ మాట్లాడుతూ మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న దయనీయ స్థితిని కళ్లకు కట్టినట్లు వివరించారు. "ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే అన్నదాతలు గుండెలు బాదుకుంటున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇంతటి విపత్కర పరిస్థితులు నెలకొన్నప్పటికీ, అధికారులు క్షేత్రస్థాయి వాస్తవాలను సరిగ్గా అంచనా వేయడంలో విఫలమయ్యారు" అని ఆయన విమర్శించారు. మధ్యస్థ కరువు మండలంగా గుర్తించడం వల్ల రైతులకు అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం, రుణ రీషెడ్యూల్ వంటి కీలక ప్రయోజనాలలో భారీగా కోత పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను, ఆర్థిక నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఎలాంటి జాప్యం చేయకుండా పెన్‌పహాడ్ మండలాన్ని 'తీవ్ర కరువు మండలం' జాబితాలోకి మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసి, అన్నదాతలను



ఆదుకోవాలని నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమాచార హక్కు చట్టం.. సామాన్యుడి చేతిలో వజ్రాయుధం!

- ప్రతి ఒక్కరూ ఆర్టీఐ చట్టంపై అవగాహన పెంచుకోవాలి.. - ప్రజలు, విద్యార్థులకు మాజీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి పిలుపు..- ప్రతి పౌరుడికి సమాచార హక్కుపై అవగాహన అవసరం..

- ఎస్ హెచ్ వి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి

- అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ.. ఆర్టీఐ చట్టం అమలుకు సమర్థవంతంగా కృషి చేస్తా..

- జిల్లా ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బైరు సైదులు గౌడ్

నల్గొండ, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):

సమాచార హక్కు చట్టం-2005పై ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి పిలుపునిచ్చారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో ఆర్టీఐ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె వినోద్ రెడ్డి మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. చట్టం సమర్థవంతంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధమని పేర్కొన్నారు. చట్టంలోని వివిధ సెక్షన్లు, ఆర్టీఐ ద్వారా సాధించిన విజయాలను ఉదాహరణలతో వివరించారు. నల్గొండ జిల్లా ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బైరు



సైదులు గౌడ్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులవడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. అధికారులకు, ప్రజలకు వారధిగా ఉంటూ సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలయ్యేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సమాచార హక్కు వికాస సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్ సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు, ప్రజలకు అభినందనలు తెలిపారు. సదస్సుకు హాజరైన



ప్రతి ఒక్కరికీ సమాచార హక్కు చట్టానికి సంబంధించిన పుస్తకాలు, మెటీరియల్, ఐడీ కార్డులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు వై. హేమలత, జిల్లా కార్యదర్శులు కుప్పల క్రాంతి, తుంగతుర్తి రామకృష్ణ, శ్రీనివాస్, వేణు, హరినాథ్, శివయ్య, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం తో మేధస్సు పెరుగుతుంది

గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ





భువనగిరి,నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు -- పుస్తక ప్రదర్శన,జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు రెండవ రోజు భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవేస్ చిస్తీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి, టీజీవో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మరియు జిల్లా జేఏసీ చైర్మన్ మందాడి ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ మాట్లాడుతూ, పాఠకుల కోసం వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో యువత మరియు విద్యార్థులు కేవలం మొబైల్ ఫోన్లకే పరిమితం కాకుండా, పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చుకొని జ్ఞానాభివృద్ధి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను అధ్యక్షులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్ ఎనబోయిన ఆంజనేయులు బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి,కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ బీజేపీ సీనియర్ నాయకులు చందా మహేందర్ గుప్తా డీసీసీ జనరల్ సెక్రటరీ ఎండి మజహర్ మాజీ కౌన్సిలర్ రెడ్డికాడి భగత్ సీపీఐ జనరల్ సెక్రటరీ శోభన్ ఇమ్రాన్ మరియు సీనియర్ సిటిజన్లు జంపాల అంజయ్య గారు, బాలేశ్వర్ అక్కినపల్లి నరసింహా రావు పాల్గొన్నారు. వీరితో పాటు గ్రంథాలయ ఉద్యోగులు మరియు పాఠకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మద్యం మత్తులో లారీ బీభత్సం..

బైక్‌ను ఢీకొట్టి వ్యక్తి మృతి

- భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు - అప్పన్నపేట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- మృతదేహాన్ని తరలించడంలో స్వయంగా సహకరించిన ఎస్సై శ్రీకాంత్ గౌడ్

గరిడేపల్లి,నవంబర్ 15 (ప్రజా జ్యోతి):

మద్యం మత్తులో లారీ నడిపిన డ్రైవర్ నిర్లక్ష్యం ఓ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది.ఎదు రుగా వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొట్టడంతో భర్త అక్కడిక క్కడే మృతిచెందగా భార్య తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితికి చేరింది.ఈ ఘటన గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై బి.శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణంలోని పీర్ల కొట్టం బజార్‌కు చెందిన షేక్ నజీర్,భార్య హుస్సేన్‌బీ వంట మాస్టర్లుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.దామరచర్ల మండ లం కల్లేపల్లిలో వంట పని ముగిం చుకుని బైక్‌పై స్వగ్రామానికి తిరి గి వస్తుండగా హుజూర్‌నగర్ నుంచి గరిడేపల్లి వైపు సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ అప్పన్న పేట సమీపంలో వారి బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో నజీర్ అక్కడికక్కడే మృతిచెందగా, భార్య హుస్సేన్‌బీ తీవ్రంగా గాయపడింది.మృతుడికి ఒక కుమార్తె ఉన్నట్లు తెలిసింది. మృతుడి తల్లి లాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ఆపదలో అండగా నిలిచిన ఎస్ఐ

ప్రమాదంలో మృతదేహం తీవ్రంగా దెబ్బతినడంతో ఘటనా స్థలంలో హృదయవిదారక పరిస్థితి నెలకొంది.ఈ సమయం లో విధుల్లో ఉన్న ఎస్సై బి.శ్రీకాంత్ గౌడ్ మానవత్వంతో స్పందించారు.మృతదేహాన్ని గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లోకి ఎక్కించేందుకు సిబ్బందితో పాటు



స్వయంగా ముందుకొచ్చి సహకరించారు.విధి నిర్వహణ లోనే కాకుండా ఆపద సమయం లో మానవత్వాన్ని చాటుకున్న ఎస్సై తీరును స్థానికులు అభినందించారు.

కిసాన్ సభకు భారీగా తరలిన రైతులు

చింతలపాలెం, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):

నల్గొండ పట్టణంలో ఆదివారం ప్రారంభమైన అఖిల భారత కిసాన్ సభ (ఎఐకేఎస్) 36వ అఖిల భారత మహాసభల బహిరంగ సభకు చింతలపాలెం మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో నల్గొండకు బయలుదేరారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధరల చట్టం సాధనకు మహాసభలు దిశానిర్దేశం చేస్తాయని అన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలను అడ్డుకోవాలంటే దేశవ్యాప్తంగా రైతాంగం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎర్రజెండాలు చేతబూని నినాదాలు చేస్తూ ఎన్జీ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభకు ఉత్సాహంగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కందుల సుందర మాలేశ్వరరెడ్డి, మస్తాన్, మబ్బుల్ పాషా, రామయ్య, ఆదినారాయణ, రామిరెడ్డి, భూలక్ష్మి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వాములతో ఎమ్మెల్యే అల్పాహారం

హాలియా,నవంబర్15(ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆదివారం ఉదయం హాలియా పట్టణ కేంద్రంలో స్వాములతో ఆత్మీయంగా గడిపారు. అయ్యప్ప,ఆంజనేయ,శివ స్వాములతో కలిసి అల్పాహారం ఆరగించారు.ఈ సందర్భంగా స్వాములతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.భక్తిభావ వాతా వరణంలో సాగిన ఈ ఆత్మీయ అల్పాహార కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజాప్రతినిధిగా వివిధ వర్గాల వారితో మమేకమవుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ పాల్గొనడం పట్ల స్వాములు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు,కౌన్సిలర్ సలహాదారులుచిట్టి ప్రోలు కరుణాసాగర్,కో ఆప్షన్ సభ్యుడు వర్కాల శేఖర్ రెడ్డి, నేర్మటి వెంకట్ రెడ్డి,స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

